# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

## (ప్రపంచ తెలుగు క్రైస్తవ పరిచర్యలు)

తేది: ఏప్రిల్ 2014

**'ఎగ్జెక్యూటివ్ డైరెక్టర్స్ లెటర్'**

ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన డియర్ తెలుగు క్రైస్తవ మిత్రులారా,

అంతా క్షేమమే కదా! క్రీస్తు నామంలో జిటిసిఎమ్ తరుపున మీకు నా శుభాలు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ ఉరకలు పరుగుల మీద వస్తోన్నాయి. అనేక సంఘాల్లో నయితే నలభై దినాలు సాయంత్ర కూడికలు నాన్ స్టాప్ గా జరుగుతోన్నాయి. కొంతమంది ఒక పూట ఉపవాసముండి కూటాలకు హాజరౌతోన్నారు. మరికొందరు గృహ కూడికలు ఏర్పాటు చేసుకొని తమ భక్తిని చాటుకొంటున్నారు. ఇంకొందరు తమ టి.వి. లపై నల్ల ముసుగు వేసి భక్తిని ప్రదర్శిస్తే కొందరు లెంట్ సీజనంతా కాయగూరల ఆహారంతోనే ప్రభువుకు తమ కన్సర్న్ తెలియజేస్తోన్నారు. వీటిలో మనకేది అవసరం, ఏది కాదు అంటే దానికి జవాబు ఎక్కణ్ణుంచి వస్తుంది? అయితే ఈ ఆచారాలు, అలవాట్లు పరలోకంలో మనకేమీ ప్రత్యేకమయిన మెప్పును సంపాదించవు కానీ కాలానుగుణంగా మార్పు చెందని పరిశుద్ధతే ప్రభువు కవిలెలో ప్రశంసింపబడుతుందనేది మాత్రం పరమ సత్యం. ఇది మన దైనందిన స్పృహ అయ్యుండాలి. ఎప్పటికప్పుడు ఈ స్పృహతో మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. భక్తి కన్నా భావశుద్ధి ప్రాముఖ్యమనే ఇంగిత జ్ఞానం మనకెంతైనా అవసరం.

ఈ సీజన్ జిటిసిఎమ్ బంధువర్గానికంతటికి అత్యంత దీవేనకరమైనది కావాలని మా కోరిక. పునరుద్దానుడైన యేసుప్రభువు పునరుద్దాన శక్తి ఒకానొక దినాన మన శరీరాన్ని కూడా పునరుద్ధాన పరిచేదిగా ఉండాలని మా ప్రార్ధన.

మీకు మా ఈస్టర్ శుభాలు.

**ఈ మాసం గ్రాసం :**

## యేసు క్రీస్తు నిజంగా సమాధిలో మూడు దినాలు ఉన్నాడా?

యేసు క్రీస్తు నిజంగా సమాధిలో మూడు దినాలు – అనగా మూడు రేయింబవళ్ళు వున్నాడా? ఇది అనేకులకు కొరుకుడుకాని క్వశ్చన్. శుక్రవారం, శనివారం, ఆదివారం వెరశి మూడు దినాలని లెక్కకడుతోన్నారు. మరి కొందరైతే ఆయనను బహుశా గురువారం సిలువ వేసి ఉంటారని కొత్త లెక్కలు చెబుతోన్నారు. ఎవరు ఏమనుకొన్నా ప్రభువు మాత్రం ఇలా చెబుతోన్నాడు. "ప్రవక్తయైన యోనాను గూర్చిన సూచక క్రియయే గాని మరి ఏ సూచక క్రియయైనను వారికి అనుగ్రహింప బడదు. యోనా **మూడు రాత్రింబగళ్ళు** తిమింగిలము కడుపులో ఏలాగుండెనో ఆలాగు మనుష్య కుమారుడు **మూడు రాత్రింబగళ్ళు** భూగర్భములో ఉండును" మత్తయి 12:39–40. ప్రభువు మాటల్లో ఎంత స్పష్టత వుంది. అందుచేత ఆయన సమాధిలో మూడు దినాలు– అనగా "మూడు సంపూర్ణ రాత్రిళ్ళు, మూడు సంపూర్ణ పగళ్ళు అని అర్ధమే గదా!

1. మన అవగాహనలో లోపం ఉండవచ్చుగానీ ఆయన మాటల్లో లోపం ఎట్లా వుంటుందనేది మొదటిగా గ్రహించవలసిన సత్యం.
2. "సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను" అప్పగించిన తరువాత ఆయన ఆత్మ సమాధిలో వున్నట్లా, లేక భూగర్భములో (పాతాళములో) నున్నట్లా? మరణమైన తరువాత ఆత్మ సమాధిలో వుంటుదని భావిస్తే అది దేవుని వాక్యానికి విరుద్ధమని మనమెరుగుదుము. అయితే ఖచ్చితంగా భూగర్భములోనే వుండాలి.(ఎఫెసీ 4:9).
3. భూగర్భము (పాతాళము). అనగా భూమి మధ్యలోనున్న భాగము. భూమి ఐదు పొరలుగా ఉంది. అన్నింటికన్నా చివరి భాగము 'ఇన్నర్ కోర్' అంటారు. ఇదే పాతాళమని భావించాలి.
4. ఆయన ఆత్మ భూగర్భములో నుంటే భూగర్భములో పగలు, రాత్రులు ఉంటాయా? వెలుగు చీకటులనే కదా పగలు, రాత్రి అంటాం. సూర్యుని వెలుగు ప్రకాశించిన చోటు పగలు, సూర్యుని వెలుగు చొరబడని చోటు రాత్రి కాబట్టి భూగర్భంలో సూర్యుని వెలుగు చొరబడదు గనుక  సూర్యుని కదలికలతో సంబంధం లేదని గ్రహిద్దాం. అక్కడి పరిస్థితి చీకటి వెలుగులకు అతీతమైనది.
5. భూగర్భం (ఇన్నర్ కోర్) అనేది గరిమనాభి పోయింట్‌గా మనం పోల్చుకొంటే దానికి వెలుపల ఒకే సమయంలో (భూమి మీద) ఒకప్రక్క పగలు, మరో ప్రక్క రాత్రి కలుగుతోందని గ్రహిద్దాం.
6. అయితే భూమి ఉపరితలంపై ప్రతీ పన్నెండు గంటలకు ఒక పగలు. ఒక రాత్రీ గడచిపోతోన్నాయి గనుక భూగర్భంలో అదే సమయంలో, అనగా పన్నెండు గంటలలోనే ఒక పగలు ఒక రాత్రి గడచి పోతోన్నాయని గ్రహించాలి.
7. ఈ లెక్కను బట్టి ప్రభువైన యేసు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు మరణిస్తే శనివారం తెల్లవారి మూడు గంటలకు ఒక పగలు, ఒక రాత్రీ గడిచి వుంటాయి.అలానే శనివారం తెల్లారి మూడు గంటలనుండి మధ్యాహ్నం మూడు గంటలకు మరో పగలూ రాత్రీ గడచి పోయినట్లే. శనివారం మధ్యాహ్నం మూడు గంటల నుండి ఆదివారం తెల్లవారి మూడు గంటలకు భూమి మీద మరో పగలూ రాత్రి కూడా గడచి పోయాయి.

8. అంటే శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలనుండి ఆదివారం ఉదయం మూడు గంటలకు భూమి ఉపరితలంపై మూడు పగళ్ళూ మూడు రాత్రుళ్ళు సంపూర్తిగా గడిచాయనేది నిర్వివాదాంశం. "ఆకాశమయును భూమియు గతించును గానీ నా మాటలు ఏ మాత్రమును గతించవన్న" (మత్తయి 24:35) యేసు మాటలకు విలువనిద్దాం.

## సెమినార్ రిపోర్ట్

'ఆరోగ్యకరమైన సంఘాన్ని నిర్మించడం' అనే అంశంపై 2014 ఫిబ్రవరి 21, 22తేదీలలో వి.యస్.టి. కమ్యూనిటి హాల్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ నందు యూనివర్సల్ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో రెండు దినముల సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సులో రెవ.ప్రియనాథ్ రూఫస్‌గారు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జిటిసియం మరియు సహోదరి శ్రీవరంగారు వాక్య పరిచర్య చేసారు. స్థానిక సంఘ కాపరులు, సంఘ సభ్యులే కాక బ్రాంచి సంఘాలనుండి మరియు ఎసిటిసి నుండి కూడా మొత్తం 160 మంది ఈ రెండు దినాల సదస్సులో పాల్గొని దీవించబడ్డారు.

మొదటి దినాన జిటిసియం అధ్యక్షులు రెవ. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు శుభములు తెలియజేసిరి. అనంతరం జిటిసియం సెక్రటరీ & ట్రెజరర్ రెవ. సుధాకర్ మొండితోక గారు జిటిసియం దర్శనం, ఆశయాలను గురించి తెలియజేసారు. రెవ. ప్రియనాథ్ రూఫస్‌గారు ఈ మొదటి దినాన సంఘం అంటే ఏమిటి? సంఘం ఎప్పుడు, ఎలా, ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు అయ్యింది, ప్రారంభం నుండి సంఘం ఎదుర్కొంటున్న సవాళ్ళను, దాడులను, సంఘ నిర్మాణం, శ్రమలలో సంఘం యొక్క ప్రతిస్పందన అనే అంశాలను చక్కగా విపులీకరించారు. ప్రభువైన యేసుక్రీస్తుతో కలిసి జతపనివారైన ప్రతి ఒక్క వ్యక్తి మిషనరీయే అని నొక్కి వక్కాణించారు.

రెండవ దినాన సహోదరి శ్రీవరంగారు సంఘం మరియు కుటుంబం అనే అంశంపై మాట్లాడారు. కుటుంబం ఏ విధంగా పరలోకం యొక్క ప్రతిబింబమో వివరించారు. మనకు వ్యక్తిగతంగా మనతోనూ, ఇతరులతోనూ, దేవునితోనూ ఉండవలసిన సంబంధాన్ని గురించి, ఆరోగ్యవంతమైన కుటుంబంలో భార్యభర్తల మధ్య సంబంధం, బాధ్యతలు, విధులు, పిల్లలను క్రైస్తవ విశ్వాసంలో పెంచే విధానం, కుటుంబంలోనూ సంఘంలోనూ ఒకరినొకరం ఘనపరుచుకొనే విధానం గురించి మాట్లాడారు.

ఈ రెండు దినాల సదస్సులో పాల్గొన్న వారందరికి టీ మరియు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లను చెయ్యడం జరిగింది. ఈ సదస్సు విజయవంతంగా, ఆశీర్వాదకరంగా జరగడంలో తోడ్పడిన వారందరికి కృతజ్ఞతలు. ప్రత్యేకంగా మ్యూజిక్, వీడియో, ఎల్.సి.డి. ఏర్పాట్లలో శ్రమించిన సంఘ యవ్వనస్తులందరికి ధన్యవాదములు.

**జి.టి.సి.ఎం. అభ్యర్థన :**

1. అనేక డినామినేషన్స్, ఫెలోషిప్స్ గానున్న క్రైస్తవ సంఘాల ఐకమత్యం, ఆత్మీయ అభివృద్ధి కొరకు ఆశపడే సంఘాలను, నాయకులను మాకు పరిచయం చేయండి. వారిని సంప్రదిస్తాం. సహకరిస్తాం.
2. మీ మీ సంఘాల్లో, సమాజాల్లో, పట్టణాల్లో సెమినార్స్ కావాలనుకొన్న వారు మమ్మును సంప్రదించండి.
3. ఆయా రాష్ట్రాల్లో, దేశ విదేశాల్లో విస్తరించివున్న తెలుగు క్రైస్తవుల అడ్రస్ లు, ఫోన్ నంబర్స్, ఇమెయిల్ ఐడీస్ మాకు పంపండి. వారిని కూడా పరిచయం చేసుకొంటాం. వారి కొరకు ప్రార్థిస్తాం.

**జి. టి. సి. ఎం ప్రార్థనాంశాలు :**

- అనేక ప్రాంతాల్లో **'ఆరోగ్యవంతమైన సంఘం'** అనే అంశం మీద సెమినార్స్ జరపాలని ఆశిస్తున్నాం.
- అనేకమంది నెక్స్ట్ డబ్ల్యూటీసీ ఎప్పుడు, ఎక్కడ అని ఫోన్ చేసి అడుగుతోన్నారు. రెండు సంవత్సరాలకో సారి జరప తలపెట్టిన డబ్ల్యు.టి.సి.ఎస్. ఈ సంవత్సరం దేవుని చిత్తమైతే అమెరికాలోని న్యూ జెర్సీ లోను, భారతదేశంలో కనీసం రెండు ప్రాంతాల్లోనూ జరపాలని ఆశపడుతోన్నాం. ఏర్పాట్ల కొరకూ, ప్రత్యేకమైన దేవుని దీవెన కొరకూ ప్రార్థించండి. పాల్గొనాలని ఆశపడే వారు మమ్మల్ని సంప్రదించండి. కొంతమంది అప్లికేషన్ ఫామ్స్ కొరకు అడుగుతోన్నారు. ఆఫీస్ ను కాంటాక్ట్ చేయిండి.
- జి. టి. సి. ఎం. వ్యవస్థాపకులు అపో .డా. లివింగ్‌స్టన్ గద్దె, డా. డేవిడ్ చిగురుపాటి, డా. జోసఫ్ పాతూరి గార్ల కొరకూ, ట్రస్టీల కొరకూ, ఆఫీసు సిబ్బంది కొరకూ, ప్రాముఖ్యంగా డబ్ల్యుటిసీఎస్ లో వారి బాధ్యతల కొరకూ ప్రార్థించండి.
- ఈ సంవత్సరంలో అనేక ప్రయాణాలు చేయవలసిన నా కొరకూ ప్రార్థించండి.

## శుభవార్త

జి.ఆర్.క్రో గారి **'పవిత్ర గ్రంధ వ్యాఖ్యానం'** 5000 కాపీలు ఒక్క సంవత్సరంలోనే అమ్ముడైపోయాయి. అనేక మంది నుండి మేము పొందిన స్పందనను బట్టి మరలా 4000 కాపీలు అచ్చొత్తించగలిగాం. కావలసిన వారు వెంటనే జీటీసీయం ఆఫీసును సంప్రదించి మీ కాపీలు బుక్ చేసుకోండి.

కాపీ విడి ప్రతి – (జనవరి 2014 నుండి) రూ. 275.00

బల్క్ఆర్డర్ (పది ఆ పైన) రూ. 225.00

**జిటీసీయం ఆఫీసులో లభ్యమౌతున్న యితర గ్రంధాలు :**

డా. జోసఫ్ పాతూరి గారి రచన : 'క్రైస్తవ వేదాంత శాస్త్రము' (బైబిల్ మూల సిద్ధాంతాలు) ముఖ వెల రూ. 40.00

జిటీసీయం మీకు అందజేస్తోన్న వెల విడి ప్రతి రూ. 30.00

బల్క్ ఆర్డర్ (పది ఆ పైన) రూ. 25.00

(డియర్ బుక్ స్టోర్స్ మేనేజర్స్, దైవగ్రంథ అధ్యయనంలో అనేకులు మేలుపొందాలనే ఆశతో ఈ గ్రంధాన్ని కేవలం ప్రింట్ కాస్ట్ కే మీకు అందజేస్తూన్నాం. దయచేసి ఈ గ్రంధాన్ని వినియోగదార్లకు సౌలభ్యకరంగా వుండేటట్లు విక్రయించవలసిందిగా మనవి.)

తెలుగు సంఘ చరిత్రపై 80 పేజీల పాఠ్యాంశాలుకలిగిన WTCS 2012 సావనీర్ &

WTCS 2012 సెమినార్స్ & పోరమ్స్ నోట్స్ కలిపి రూ. 50.00

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.

*క్రీస్తులో మీ సహదాసుడు*

**ప్రియనాథ్ రూఫస్**

*ఎగ్జెక్యూటివ్ డైరెక్టర్*

ఫోన్స్ : 09494908413, 09397904895, e-mail : rufus1410@gmail.com

జి. టి. సి.ఎం. అడ్రస్ : 11-115, చాపరాల వారి వీధి,అశోక్ నగర్, విజయవాడ 520007,
ఫోన్ : 08662555687, 9866083001